మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 3 ఏప్రిల్ 2024 

## తాండ్ర సింగపూర్ వెంచర్‌లో హద్దు రాళ్లు గుర్తింపు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామ శివారులో గల సింగపూర్ కాలనీ సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346లో ఏర్పాటుచేసిన 20 ఎకరాల వెంచర్ లో జీపీ హద్దురాలను గుర్తించడం జరిగిందని ఎంపీ ఓ దేవేందర్ తెలిపారు. మంగళవారం వెంచర్ ను సందర్శించడం జరిగిందని, గ్రామపంచా యతీకి ఇవ్వాల్సిన 7200 చదరపు గజాల స్థలాన్ని గుర్తించడం జరిగిందన్నారు, జీపిలో ఉన్న రాళ్లను తొలగించి, స్వాధీనం చేసుకుని బౌండరీ ఏర్పాటు చేస్తామన్నారు, గతంలో మిగతా 2లో

## ఆరోగ్య వాహిని వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కంసాన్ పల్లి గ్రామంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆరోగ్య వాహిని మొబైల్ క్లినిక్ అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. కనీస ప్రాథమిక వైద్య సదుపాయం లేని మారుమూల గ్రామాలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యవాహిని నిర్వాహకులు సాయిప్రతాప్ దామరగిద్దమండలానికి ఆరోగ్య వాహిని అంబులెన్స్‌ను ఏర్పాటు చేయగా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో ఆ అంబులెన్స్ ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య వాహిని అంబులెన్స్ ను నిర్వాహ కులు సాయి ప్రతాప్ మొదటగా నారాయణపేట మండలంలోని పది గ్రామాలకు ఏర్పాటు చేసి నెలలో ప్రతివారంఆయా గ్రామస్థులకు వైద్య సేవలను అందించారని, అంబులెన్స్‌లో డాక్టర్, నర్సులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారని చెప్పారు. నారాయణపేట మండలంలో ఆరోగ్య వాహిని అంబులెన్స్ సేవలు సత్ఫలితాలు ఇవ్వడంతో రెండవ అంబులెన్స్ ను మద్దూరు మండలంలో ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పుడు ఆ అంబులెన్స్ ను దామర గిద్ద మండలానికి కూడా ఏర్పాటు చేయటం శుభపరిణామం అని కలెక్టర్ పేర్కొన్నారు. అంబులెన్స్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఆరోగ్య వాహిని అంబులెన్స్ సేవలను దామరగిద్ద మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అమెరికా నుంచి వచ్చి ఆరోగ్య వాహిని ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న నిర్వాహకులకు గ్రామస్థులు తమ వంతుగా సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వాహిని సభ్యుడు సురేష్, ఆ గ్రామ పెద్దలు మల్లికార్జున్, కిష్టప్ప, గుర్నాథ్ గౌడ్ పాల్గొన్నారు.

## పాలమూరులో..
# కమలం హవా



- ప్రచారంలో దూసుకెళ్తున్న డికె అరుణ
- రోజురోజుకు పెరుగుతున్న చేరికలు
- మోడీ చరిష్మా పైనే పార్టీ శ్రేణుల నమ్మకం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వం మందుటెండలో కొనసాగింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రెండవ స్థానంలో ఉండి ప్రస్తుతం మరోసారి బరిలోకి దిగిన బిజెపి లోక్‌సభ అభ్యర్థి డికె అరుణ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. ఈసారి ఇక్కడ కమలం హవా కనిపిస్తుంది. పాత కాపులు తెరపైకి రావడంతో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో బిజెపి శ్రేణులు వారు శారం గా ప్రచార పర్వంలో దూసుకెల్తున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీకి దేశవ్యాప్తంగా వీస్తున్న అనుకూల పవనాలు చరిష్మా పైన నాయకులు కార్యకర్తలు నమ్మకం పెట్టుకున్నారు. కేంద్రంలో మరోసారి మోడీ పాలన, కార్యకర్తల నమ్మకం పాలమూరులో డికె అరుణ అంటు నినాదాలతో హోరెత్తిస్తున్నారు. మహబూబ్‌నగర్, మక్తల్, నారాయణపేట్ అసెంబ్లీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన వారు పెద్ద నమ్మకంతో బిజెపిలో చేరుతున్నారు. దీంతో రోజురోజుకు చేరికల సంఖ్య పెరిగి పోతుంది. నేను పక్కా లోకల్ అంటు డికె అరుణ ప్రచారం చేసుకుంటుండడం కాంగ్రెస్, బిఆర్‌యస్‌లో కలవరపెడుతుంది. కేంద్రంలో మరోసారి మోడీ పాలనలో డికె అరుణ అండగా ఉంటుందని నినాదంతో మిగతా 2లో



## పంట నష్ట పరిహారం చెల్లించి
# రైతులను ఆదుకోవాలి

- పంటలకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 అదనంగా ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్‌కు గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేల వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కరువు నెలకొన్న గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరించి , నష్టపో యిన పంటలకు మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి.సం తోష్ కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడులు మంగళ వారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాల్లో పంటలకు నీరందక ఎండిపోతున్నా యన్నారు. చేతికొచ్చే దశలో పంటలు నష్టపోవడం రైతాంగానికి ఆందోళన కలిగిస్తున్న దన్నారు. వెంటనే గ్రామాల వారీగా పంటల నష్టాన్ని అంచనా వేయడానికి అధికారుల బృందాలను నియమించి యుద్ధ ప్రాతిపదికన నివేదికలు తెప్పించుకోవాలని కోరారు. గ్రామాల వారీగా వచ్చిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. వరి తో పాటు వివిధ పంటలకు మద్దతు ధరకు అదనంగా రూ.500 చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిందని, ఖరీఫ్ నుంచే ఈ బోనస్ చెల్లింపు ను అమలు చేస్తామని చెయలేదన్నారు. యాసంగి పంటలకు బోనస్ చెల్లించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ప్రతాప్ గౌడ్ , విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి రాజశేఖర్, మిగతా 2లో

## రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత

- అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత మరియు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండల తీవ్రత నానాటికీ పెరుగుతోందని ప్రజలు అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ, గుండెపోటుకు గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎండల తీవ్రతకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు సహా ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా, అధిక జన సంచారం ఉండే ప్రాంతాల్లో నాణ్యమైన నీటితో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అంగన్ వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని, అత్యవసరమైతే వైద్యాధికారుల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. మిగతా 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం
3 ఏప్రిల్ 2024

## తాండ్ర సింగపూర్ వెంచర్‌లో హద్దు రాళ్లు గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

వెంచర్‌కు సంబంధించిన లే అవుట్ ఇవ్వడం జరిగిందని, అదే వెంచర్‌కు మరో లేఔట్ సదరు యజమాని చూపించినట్టు తెలిపారు, దానిపై వివరణ అడగడం జరిగిందని గతంలో ఇచ్చిన లే అవుట్ జర్నల్ లే అవుట్ అని ఇప్పుడు ఇచ్చిన లేఅవుట్ ఫైనల్ లేఅవుట్ అని సదర్ వెంచర్ యజమాని చెప్పినట్లు ఎంపీ ఓ వివరించారు, వెంచర్ లో బై నెంబర్లు ఎలా వస్తాయో వెంచర్‌ను పున:పరిశీలన చేస్తామని ఎంపీ ఓ పేర్కొన్నారు, గ్రామపంచాయతీలలో అక్రమ వెంచర్లకు తావులేకుండా చూస్తామన్నారు, గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన వెంచర్ల లో జిపికి 10 శాతం భూమి ఇవ్వాలని, ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఎంపీ ఓ దేవేందర్ హెచ్చరించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మల్లేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కమలం హవా

(మొదటిపేజీ తరువాయి)



హోరెత్తిస్తున్నారు. మహబూబ్‌నగర్, మక్తల్, నారాయణపేట, జడ్చర్ల అసెంబ్లీ నియోజక పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బిఆర్‌యస్ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో బిజెపిలో చేరుతున్నారు. దీంతో రోజురోజుకు ఈ చేరికల సంఖ్య పెరిగిపోతుంది. నేను పక్కా లోకల్ అంటు బిజెపి అభ్యర్థి డికె అరుణ ప్రచారంలో దూసుకెల్తు ప్రత్యర్థులపై పదునైన విమర్శన అస్త్రాలు సందిస్తున్నారు. ఆమె ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్లు, ప్రెస్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. దేవరకద్ర, షాద్‌నగర్ సెగ్మెంట్ల పరిధిలో సియం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కోడంగల్ నియోజక వర్గం నుండి కూడా ఓట్లు ఓట్లు ఎలా రాబట్టాలో అనే కోణంలో బిజెపి అగ్రనేతలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఏది ఏమైనా ఎన్నికల ప్రచారంలో డికె అరుణ ప్రత్యర్థులను హడలెత్తిస్తుంది.

## రైతులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, గద్వాల మండలం పార్టీ అధ్యక్షులు రాముడు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, హనుమంతు నాయుడు, రాధాకృష్ణారెడ్డి, సతీష్, ప్రభాకర్ గౌడ్,రిజ్వాన్, నవీన్ రెడ్డి, కురుమన్న,నర్సింహులు ,వాసుతిక్కన్న, మేస్త్రి తిమ్మప్ప, మధు, గంజి పేట రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత

(మొదటిపేజీ తరువాయి)


ఉపాధి హామీ పని ప్రాంతాల్లో కూలీలకు తాగునీరు సహా, నీడ కోసం చలువ పందిళ్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశువులు, ఇతర మూగ జీవాల దాహార్తి తీర్చేలా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు క్రమం తప్పకుండా నీరు పోయాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూడా రైతులకు తాగునీరు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఉదయాన్నే, లేదా సాయంత్రం రైతులకు అనుకూల సమయంలో కొనుగోలు కేంద్రాల్లో సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారుల నుంచి వేసవి సన్నద్ధతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి తీవ్రత నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెబెక్స్ సమావేశంలో డీఎంహెచ్వో జయ చంద్ర మోహన్, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల్లో పండ్లు పంపిణీ



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరపున మంగళవారం మండలంలోని పలు మసీదుల్లో ఇఫ్తార్ కోసం పండ్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది రంజాన్ మాసం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి తరపున జడ్చర్ల పట్టణంతో పాటు మండలం లోని వివిధ గ్రామాల మసీదులకు ఇఫ్తార్(పండ్లు) పంపిణీ చేశారు. జడ్చర్లలోని గఫురియా మసీదు నుంచి పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొండ పెద్ద బండ ....



- ఉద్యోగం పెద్దమందడి మండల పరిషత్‌లో ... విధులు మదనాపురంలో
- ప్రమోషన్ వచ్చిన మరుసటి రోజు నుండే డిప్యూటేషన్‌లోనే కొనసాగింపు
- సీనియర్ అసిస్టెంట్ పోస్టు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల ప్రజలు
- ఎమ్మెల్యే స్పందించి డిప్యూటేషన్‌ను రద్దు చేయించాలి : మండల ప్రజలు




**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** సొంత మండలంలోనే పని చేసేందుకు అలవాటు పడిన ఓ ఉద్యోగి ప్రమోషన్ వచ్చి పక్క మండలానికి బదిలీ అయినప్పటికీ తన సొంత ఊరికి కూత వేటు దూరంలో ఉన్న మండలాన్ని ఎంచుకుని డిప్యూటేషన్ పేరుతో అక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.... కొత్తకోట పట్టణానికి చెందిన కొండ శ్రీనివాసులు గత కొన్ని సంవత్సరాలుగా కొత్తకోట మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. ప్రభుత్వం 21-07-2020 రోజున కొండ శ్రీనివాసులుకు సీనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ కల్పిస్తూ పెద్దమందడి మండల పరిషత్‌కు బదిలీ చేశారు. ఆయన కేవలం 24 గంటలు గడవకుండానే మరుసటి రోజు 22-07-2020 రోజున డిప్యూటేషన్ పేరుతో కొత్తగా ఏర్పడిన మదనాపురం మండల పరిషత్‌కు వెళ్లారు. అప్పటి నుంచి పెద్దమందడి మండల పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా దర్శనమిస్తుంది. ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ శాఖల్లో డిప్యూటేషన్లపై పని చేసే ఉద్యోగులను సొంత మండలాలకు వెళ్లాలని ఆదేశించినప్పటికీ కొండ శ్రీనివాసులు మాత్రం అక్కడి నుండి కట్టుకదలడం లేదు. పెద్దమందడి మండల పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నికల విధులతో పాటు పెన్షన్లు, గ్రామ పంచాయతీల నిర్వహణ తదితర పనులను చూసుకునేందుకు అధికారులు లేకపోవడంతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి తక్షణమే స్పందించి కొండ శ్రీనివాసులు డిప్యూటేషన్‌ను రద్దు చేయించి పెద్దమందడిలో విధులు నిర్వహించే విధంగా ఆదేశాలు ఇప్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులదే - డిఈఓ రవీందర్



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** మంగళవారం సమగ్ర శిక్ష సమావేశం మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మరియు సబ్జెక్టు ఫోరం ప్రతినిధులచే నిర్వహించబడిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ, రానున్న వేసవి సెలవులలో విద్యార్థులను గాలికి వదిలేయకుండా వారికి ప్రతిరోజు ఏదో ఒక అసైన్మెంట్ను ఇచ్చి విద్యార్థులను బోధనా అభ్యసన కృత్యాలకు దూరం కాకుండా చూడవలసిన బాధ్యత ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని ముఖ్యంగా వ్రాత నైపుణ్యాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు అసైన్మెంట్స్ ఇవ్వాలని విద్యార్థుల్లో ఉన్నటువంటి సహజ నైపుణ్యాలు డ్రాయింగ్ ఆర్ట్ క్రాఫ్ట్ మొదలగు అంశాల పైన శిక్షణ ఇచ్చేటట్టుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో విద్యార్థులు సహజంగా ఈతలకు మొదలగు వాటికి వెళ్లి వడదెబ్బ కు గురవుతూ ప్రాణాపాయానికి కారణమవుతుంది కాబట్టి విద్యార్థులు యొక్క ఆరోగ్యాన్ని కాపాడేటట్టుగా ప్రాణాలను కాపాడేటట్టుగా తల్లిదండ్రులు అందరికీ జాగ్రత్త వహించేటట్టుగా ఆటోరిక్షాల ద్వారా మున్సిపల్ లేదా గ్రామపంచాయతీ సఫాయి కార్మికుల ద్వారా ఒక ఆడియో తయారుచేసి ఇంటింటి ప్రచారం చేయించి పిల్లలందరినీ కూడా కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు. పాఠశాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకొని పాఠశాలల రక్షణను పూర్తి బాధ్యత ఉపాధ్యాయుల తల్లిదండ్రులకు ఇవ్వవలసిందిగా సూచించారు అలాగే పాఠశాల పరిసరాలలో ఆవరణలో ఉన్నటువంటి చెట్లను రక్షించుకోవాల్సిందిగా వాటికి నీటిని కూడా పోసేటట్లుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పూర్వ విద్యార్థులచే పుస్తకాలను తీసుకొని నూతన విద్యా సంవత్సరంలో వచ్చే విద్యార్థులకు వాటిని అందించేటట్టుగా ప్రభుత్వం ద్వారా వచ్చే పుస్తకాలు కొంత ఆలస్యంగా వచ్చిన వాటికి కొత్తగా వచ్చే విద్యార్థులకు ఇచ్చేటట్లుగా చర్యలు తీసుకోవాలి అదేవిధంగా ఈ వేసవిలో కూడా వారు వచ్చే విద్యా సంవత్సరంలో చేరనున్న తరగతికి సంబంధించిన పుస్తకాల ఇవ్వడం ద్వారా విద్యార్థులు చదువుకునేటట్లుగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# పంట నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి

- పంటలకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ.500 అదనంగా ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ కు గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేల వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కరువు నెలకొన్న గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరించి , నష్టపోయిన పంటలకు మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ. 500 చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి.సంతోష్ కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాల్లో పంటలకు నీరందక ఎండిపోతున్నాయన్నారు. చేతికొచ్చే దశలో పంటలు నష్టపోవడం రైతాంగానికి ఆందోళన కలిగిస్తున్నదన్నారు. వెంటనే గ్రామాల వారీగా పంటల నష్టాన్ని అంచనా వేయడానికి అధికారుల బృందాలను నియమించి యుద్ధ ప్రాతిపదికన నివేదికలు తెప్పించుకోవాలని కోరారు. గ్రామాల వారీగా వచ్చిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపి ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. వరి తో పాటు వివిధ పంటలకు మద్దతు ధరకు అదనంగా రూ. 500 చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిందని, ఖరీఫ్ నుంచే ఈ బోనస్ చెల్లింపు ను అమలు చేస్తామని చేయలేదన్నారు. యాసంగి పంటలకు బోనస్ చెల్లించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ప్రతాప్ గౌడ్ , విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, గద్వాల మండలం పార్టీ అధ్యక్షులు రాముడు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, హనుమంతు నాయుడు, రాధాకృష్ణారెడ్డి, సతీష్, ప్రభాకర్ గౌడ్,రిజ్వాన్, నవీన్ రెడ్డి, కురుమన్న,నర్సింహులు ,వాసుతిక్కన్న, మేస్త్రి తిమ్మప్ప, మధు, గంజి పేట రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలి : కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఈవీఎంల వినియోగం, వీవీ ప్యాట్లు సహా ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల రోజున విధులను నిర్వర్తించడంపై ఆయన పలు సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బంది శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని ఎన్నికల విధులపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు.ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ గురించి విద్యా శాఖ అధికారులను అడిగి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

# 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

## - నాలుగు కేసులు నమోదు - ఎక్సైజ్ జె, వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం, మహబూబ్ నగర్, ఎన్ఫోర్స్మెంట్ టీం, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీం లు జరిపిన సంయుక్త దాడులలో 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ జె, వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గుడుంబా నిర్మూలన కోసం చేపడుతున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు, నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ సూపరిం డెంట్ గాయత్రి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ సుధాకర్ నేతృత్వం లో కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కల్వకుర్తి స్పెషల్ టీం, ఊరుకొండ పోలీసుల సమన్వయంతో రెడ్యా తండా, తర్ని కల్ లో 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు, 21 లీటర్ల నాటుసారా, 30 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక స్వాధీన పరుచుకుని నాలుగు కేసులు నమోదు చేసినట్లు సిఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు. నాటు సారా తయారు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, ఎస్టిఎఫ్ హైదరాబాద్ సీఐ వెంకటేశ్వర్లు, ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, డి టి ఎఫ్‌సిఐ కళ్యాణ్, ఊరుకొండ ఎస్సై వీరబాబు, ఎక్సైజ్ ఎస్సైలు వివేక్, నాగరాజు, శివ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి : ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం తెలిపారు. వేసవిలో వాటర్ ఎక్కువ తీసుకోవాలని, అవసరమైతేనే బయటికి వెళ్లాలని సూచించారు, బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా గొడుగు తీసుకోవాలన్నారు, శిశువులకు తరచూ తల్లి పాలు పట్టించాలన్నారు, చిన్న పిల్లలకి వీలైనంత మంచి నీళ్ళు, మజ్జిగ, కొబ్బరి నీళ్ల వంటి ద్రావణాలను తాగించాలన్నారు. ఒళ్లు వేడిగా వుంటే కింద అడుగుకు చల్లని తడి బట్ట పెట్టీ పడుకోబెట్టి తుడుస్తూ వుంచాలన్నారు. వేడి తగ్గకుండా పిల్లలు నీరసించి పోతే అందుబాటులో వుండే చిన్నపిల్లల వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. వేసవిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్: ధన్వాడ ఎస్సై రమేష్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి, ప్రజలకు భద్రతా భరోసా కల్పించడానికి ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధి లోని సమస్యాత్మక గ్రామాలైన కిష్టాపూర్, రామ కిష్టయ్య పల్లి గ్రామాలలో ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలచే పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్లలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ప్రజల భద్రత పై భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, ధన్వాడ పోలీసులు పాల్గొన్నారు.

## పులిపాటి వెంకటేష్‌ను అభినందించిన జెడ్పీచైర్‌పర్సన్



**గద్వాల మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పులి పాటి వెంకటేష్ తెలంగాణ ప్రాంతీయ రాష్ట్ర పద్మశాలి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్మానించి అభినందించారు. తనపై నమ్మకంతో పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంఘం కోసం ఉన్నత సేవలు అందించి,గద్వాల ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావాలని సరితమ్మ సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,ఎల్లప్ప,కౌన్సిలర్ నరహరి గౌడ్, ఇసాక్, డిటిడిసి నరసింహులు, నాగేంద్ర యాదవ్, తుమ్మల నర్సింహులు, భాస్కర్ యాదవ్, జయకృష్ణ, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,జమ్మిచేడు నాగరాజు,ఇసుక పరుశరాముడు, కుమ్మరి నారాయణ, దౌలన్న, ఎస్.పి.దేవరాజు, మోహన్ యాదవ్, దిన్నె నర్సింహులు ఉన్నారు.

# జమ్ములమ్మ అమ్మవారి మీద ఒట్టేసి చెప్పు సరితమ్మ.. మీరు ఏ పార్టీ

- సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే మీరు 24 గంటల్లో పార్టీ మారే వారా కాదా!
- డబ్బులు పెట్టి పదవులు కొనే కార్పోరేటర్ లీడర్ ఎప్పటికీ ప్రజా నాయకురాలు కాలేరు
- నిన్ను ఓడగొట్టింది నీ పక్కనున్న వాళ్లు కాదా.! - గట్టు, కేటీ దొడ్డి, ధరూర్ మండలంలో నీకు ఏందుకు మెజార్టీ రాలేదు
- నిన్ను నడిపించింది రెడ్డి కాదా! - అరుణమ్మని విమర్శించే స్థాయి నీది కాదు
- జిల్లా కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఘనత డీకే అరుణమ్మది
- కార్పొరేషన్ పదవి కోసం సరితమ్మ డ్రామాలు



**గద్వాల మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం డికె. బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాలకు నీరు అందించిన ఘనత డికె. అరుణమ్మది.. గ్రామ గ్రామాన రోడ్లు ,సబ్‌స్టేషన్లు, స్కూల్ బిల్డింగులు అలానే అభివృద్ధి పనులు చేయడం జరిగింది. జడ్పీ చైర్మన్ కేబినెట్ హోదా ఉండి మీ సొంత మండలం మానపాడు మండలానికి ఏమి అభివృద్ధి చేశారో వివరించాలన్నారు. బీసీ బిడ్డ అని చెప్పుకునే మీరు ఒక్క బీసీ బిడ్డకు న్యాయం చేశారా. బీసీ బిడ్డలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టి వేధిస్తే ఏనాడైనా జడ్పీ చైర్మన్గా ఉండి. స్పందించారా గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు గ్రూపులు కట్టి గ్రూపుల మధ్య తగాదాలతో మీ డ్రామాలు తెలిసిన ప్రజలు మిమ్మల్ని ఓడగొట్టారు. ఇప్పుడు కూడా కార్పొరేషన్ పదవి కోసం గ్రూపులు కట్టి గ్రూపుల మధ్య తగాదాలు పెట్టి ఎక్కడ నాకు పదవి రాదని డీకే అరుణమ్మ పై మాట్లాడితే అధిష్టానం దృష్టిలో పడుతామని పబ్లిసిటీ కోసం మాట్లాడుతున్న సరితమ్మ గుర్తించుకో నిన్ను ప్రజలు ఇంకా నమ్మే స్థితిలో లేరు. అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ సరితామ్మ డీకే అరుణమ్మ ని విమర్శించే స్థాయి నీది కాదు.. నీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు గద్వాల ప్రజలకు తెలిసిపోయింది. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి బిజెపి పార్టీ లో బిజెపి ఉపాధ్యక్షురాలు మహిళ డీకే అరుణమ్మ ని దొరసాని అన్నప్పుడు నీవు కూడా ఒక మహిళ వే కదా గుర్తు లేదా సరితమ్మ. మీరు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 87 వేల ఓట్లు వచ్చాయని జబ్బలు చర్చుకోవడం కాదు. అది నిన్ను చూసి కాదు మీ అధిష్టానం ఇచ్చిన ఫేక్ ఆరోగ్యారెంటీలను చూసి వేశారు అనేది గుర్తుంచుకోవాలి. 6 గ్యారంటీలకు కాలం చెల్లింది ఇప్పుడు నిలబడితే 10 శాతం ఓట్లు కూడా రావు.. దమ్ము ధైర్యం ఉంటే మొదట నీవు నీ పదవికి రాజీనామా చేసి మాట్లాడు. డబ్బులు పెట్టి పదవులు కొనే కార్పొరేటర్ లీడర్ ఇప్పటికీ ప్రజా నాయకులు కాలేరు డి కె అరుణమ్మ ని విమర్శించే స్థాయి నీది కాదు మతిభ్రమించి మాట్లాడుతున్నారు డీకే అరుణమ్మ పై అవాకులు చవాకులు మాట్లాడితే నియోజకవర్గం ప్రజలు సహించరు. అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను ఓడగొట్టింది నీ పక్కన కూర్చున్న చైర్మన్ కాదా!అధికారం కోసం పార్టీలు మారుస్తూ గద్వాల పట్టణ ప్రజలను మోసం చేస్తూ గద్వాల పట్టణాన్ని అభివృద్ధికి నోచుకోకుండగా కాంగ్రెస్ ,బిఆర్ఎస్ లోపకారి ఒప్పందంతో గద్వాల నియోజకవర్గ మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ధరూర్ కిష్టన్న, ఓబీసీ మోర్చాఅధ్యక్షుడు దేవదాస్, బిజెపి సీనియర్ నాయకులు అనిల్ ,లత్తిపురం రామి రెడ్డి, తిరుమల్, డబ్బులేటి నరసింహ, తదితరులు ఉన్నారు.

# రైతుల రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

## - వరి పంటకు 500 బోనస్ ఇవ్వాలి - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు డిమాండ్



**అచ్చంపేట. మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరి పంట దిగుబడి రానందువలన మద్దతు ధర ఇస్తూ ప్రతి కింటాకు 500 బోనస్ ప్రకటించి రైతాంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలనిలి లిసిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్థ%శీ%. పర్వతాలు డిమాండ్ చేశారు. అచ్చంపేట సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి .పర్వతాలు పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని చెప్పిన మాట పైన నిలబడాలని అధికారంలోకి రాంగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటను నిలబెట్టుకోవాలని వారు అన్నారు. ఈ దేశంలో నిరంతరం శ్రమించి వ్యవసాయం చేస్తున్న రైతుల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా రైతులు పండించే పంటకు మద్దతు ధర ప్రకటించకుండా నిర్లక్ష్యం చేయడం తగదు అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆత్మహత్యలు నివారించడానికి ప్రత్యేకమైనటువంటి చర్యలు చేపట్టాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. కృష్ణా జలాల్లో ఉన్న నీళు తగ్గుముఖం పట్టడంతో రైతులు వేసుకున్న పంట ఎండలతో ఎండిపోతుందని అట్లాంటి రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశా నాయక్ జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్ మల్లేష్ , తదితరులు న్నారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి : ఎంపిడిఓ వెంకట్రాములు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపిడిఓ వెంకట్రాములు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లికల్, జంగారెడ్డి పల్లి గ్రామపంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా గ్రామపంచాయతీ నిర్వహిస్తున్నటువంటి ఏడు రకాల త్రాగునీటి రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు, గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులపై తగు సూచనలు చేశారు, వాటర్ క్లోరినేషన్ టెస్ట్ నిర్వహించారు, శానిటేషన్, నర్సరీలో మొక్కల పెంపకం, ఉపాధి హామీ లేబర్ అంశాలపై చర్చించారు, అంగన్వాడి సెంటర్లో సెంటర్ పనితీరును, స్థానిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభ ను తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయరాదని ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు, రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు, పారిశుధ్యం పనుల పట్ల జాప్యం చేరదన్నారు, ఉపాధి కూలీలు ఎండ తీవ్రతను బట్టి జాగ్రత్తలు పాటించాలన్నారు, ఆయన వెంట సంబందిత గ్రామ కార్యదర్శులు, అబిజిత్, కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామపంచాయతి సిబ్బంది, అంగన్వాడీ టీచర్ లు తదితరులు ఉన్నారు.

# పీయూలో షాహీద్ దివస్ నిర్వహణ



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మరియు ఎన్ఎస్ఎస్ సెల్‌లోని యూనిట్స్ ఆధ్వర్యంలో మంగళవారం షాహీద్ దివాస్‌ను పురస్కరించుకొని ఒక వారం స్వచ్ఛత ప్రచారం -ఓటరు అవగాహన డ్రైవ్‌లో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో పరిపాలన భవనం యందు జ్ఞానేశ్వర్, ఫార్మసీ కాలేజీలో డా ఈశ్వర్‌లు ప్రోగ్రాం అధికారుల మరియు వాలంటీర్స్ చే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ప్రోగ్రాం అధికారి డా అర్జున్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని, మొదటి ఓటు నా దేశానికే అని అన్నారు. తరువాత యూనివర్సిటీ క్యాంపస్ పరిధిలో ఎనిమిది ప్రదేశాలను గుర్తించి యూనిట్స్ వారీగా విభజించుకొని కాలేజీ ఆఫ్ ఫార్మసీ మరియు లైబ్రరీ పరిసర ప్రాంతాలలో యూనిట్స్ 6,7 అకాడమిక్ బ్లాక్ లో యూనిట్-9 రోడ్లలో యూనిట్ -5, హాస్టల్ ప్రాంతాలలో యూనిట్ -8, సైన్స్ బ్లాక్ పరిధిలో లో యూనిట్ -6 మరియు పీజీ కాలేజీ, గ్రౌండ్ పరిసరాలలో యూనిట్స్ -1,2 వాలంటీర్స్ ప్లాస్టిక్ వ్యర్థలను, చెత్త చేదరాన్ని సేకరించి బాగ్ లలో డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో డా రవి కుమార్,జ్ఞానేశ్వర్ డా వెంకట రాఘవేంద్ర, డా శివకుమార్‌సింగ్, గాలేన్న, డా ఈశ్వర్, డా చిన్నాదేవి, పవన్ మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



**ఐజ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా చౌద క్రికెట్ లీగ్ సీజన్ 3 క్రికెట్ పోటీలను నాలుగో వార్డ్ కౌన్సిలర్ గజ్జి నాగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన కోసం రాజ్యాంగాన్ని రాశాడని ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే మనము రిజర్వేషన్ల ఫలాలు పొందుతున్నామని అన్నారు. మనకోసం రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు ఆయనను స్మరించుకుంటూ ఇలాంటి క్రికెట్ పోటీలను నిర్వహించినందుకు 4వ వార్డు కౌన్సిలర్ గజ్జి నాగమ్మను, గజ్జి దేవరాజు లెనిన్.ను అభినందించారు ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి ప్రతి ఒక్కరిని గెలుపు దిశగా పయనించేలా చేస్తుందని అన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో వరి పంటలు పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డి పి ఎం నాగమణి తెలిపారు. మండలంలో ఉన్న వీరంపల్లి ,కోయిలకొండ , శే రీ వెంకటాపూర్, సూరారం, ఆచార్య పూర్, చందాపూర్ గ్రామాలలో రైతులకు అందుబాటులో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు పండించిన ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు2203 ధర కల్పించడం జరిగిందని తెలిపారు. బి గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు 2183 రూపాయల ధర ఉంటుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకురావాలని ఆమె సూచించారు. ప్రభుత్వం వెంటనే రైతు ఖాతాలో డబ్బులను జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం విజయ కుమారి, సీసీలు మల్లేష్, కేశవులు, నరేష్, వివో ఏలు నరేష్ గౌడ్, రైతులు మోహన్ రెడ్డి ,నరసింహులు ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్



**గద్వాల మేజర్ న్యూస్:** రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి"- 2024 పేరుతో నిర్వహించనున్న విద్యార్థి సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 20, 21 తేదీలలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి కళని ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి" 2024 పేరుతో విద్యార్థుల ముందుకు తీసుక రావడం జరుగుతుంది. విద్యార్థి కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతూ రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి" -2024 పోస్టర్ ఏబీవీపీ గద్వాల్ శాఖ ఆధ్వర్యంలో యం .ఏ. ఎల్.డి . డిగ్రీ కళాశాలలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, రాష్ట్రయ కళామంచ్ ప్రాంత ప్రముఖ్ కరుణాకర్, అధ్యాపకులు, నరేష్, గణేష్, శివప్రసాద్, శేఖర్, గోవింద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణం... ప్రాణ సంకటమే





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలోని వెం కటగిరి రైల్వే గేట్ దగ్గర, రైల్వే అధికారులు రోడ్డు, మరమ్మతులు నిర్వహించారు. వాహన దారులు పక్క దారితో వెళున్నారు. వెంకటగిరి నుండి పేరూర్ గేటు వరకు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉంది. గుంతలు పడి దుమ్ము ధూళితో ప్రయాణం అంటేనే వాహనాదారులు జంకుతున్నారు. దుమ్ము ధూళితో, గుంతలు తేలి, రహదారి ప్రమాదకరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి, తక్షణం మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# అచ్చంపేటలో అధిక ధరలకు మద్యం విక్రయాలు

**- బార్లను తలపిస్తున్న మద్యం పర్మిట్ రూములు - పట్టణంలో మూతపడ్డ బార్లు - పట్టించుకోని అధికారులు**




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో మద్యం దుకాణం యజమానులు మద్యం ధరలను ఎమ్మార్పీ ధరల కంటే ఐదు నుంచి పది రూపాయల వరకు అధికారులకు విక్రయిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వినియోగదారులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అదే కాకుండా మద్యం దుకాణాల్లో సోడా, కూల్‌డ్రింక్స్, మినరల్‌వాటర్ బాటిల్స్, జంబో గ్లాసులు లాంటివి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారు. ఇదంతా తమకేమీ పట్టనట్టు ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇది ఏమిటని వినియోగదారులు ప్రశ్నిస్తే ఇది హోల్సేల్ దుకాణం అంటున్నారు. హోల్ సేల్ దుకాణం అంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే బెల్టు షాపులకు కిరణా షాప్ లకు హోల్సేల్ గా విక్రయించేది అందులో రిటైల్ అమ్మిన ఎమ్మార్పీ పై ఐదు నుంచి పది రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. అచ్చంపేట పట్టణానికి నాలుగు హోల్సేల్ దుకాణాలు ఉన్నాయట నాలుగు దిక్కుల ఉన్న ఆ దుకాణాలకు వెళితే ఐదు రూపాయల నుంచి పది రూపాయల వరకు క్వార్టర్ మద్యం పై అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మరొక విషయం ఏమిటంటే అచ్చంపేట పట్టణానికి రెండు బార్లు షాపులు మంజూరయ్యాయి. అవి మూతపడ్డాయి. కారణాలు వెతికితే ప్రతి మద్యం దుకాణం పక్కన సెట్టింగ్ పర్మిట్ రూములు బార్లను తలపించేలా నిబంధనలకు విరుద్ధంగా పరిమిట్ రూములు నడిపిస్తున్నారు. పర్మిట్ రూమ్ల విధివిధానాలు పాటించ కుండ నడిపిస్తున్నారు. కొన్ని మద్యం దుకాణాల్లో కొత్త కొత్త కంపెనీల మద్యాన్ని తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. కంపెనీలు ఇచ్చే బహుమతులకు కక్కుర్తి పడి కొత్త కొత్త మద్యాన్ని విక్రయిస్తున్నారు. కొన్ని మద్యం దుకాణాల్లో ఐబి రాయల్ చాలెంజ్ మద్యాన్ని పూర్తి విక్రయించడం నిలిపివేయడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు చోద్యం చూడకుండా పర్మిట్‌రూమ్‌ల విధివిధానాలు చూసి అధిక ధరలకు విక్రయిస్తున్న మద్యం దుకాణాలను సీజ్ చేసి నిబంధనల ప్రకారం పర్మిట్ రూములు నడిపేలా చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కార్యకర్తలకు అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వర్షపాకుల రమేష్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు, విషయం తెలుసుకున్న ఆయన బాధిత నివాసానికి చేరుకుని పరామర్శించారు, అదేవిధంగా గుండురు మాజీ సర్పంచ్ గోరటి వెంకటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు, వెంకటయ్య నివాసానికి చేరుకొని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని, వారి కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, డిసిసి నాయకులు గోవిందు, కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాబోతూ అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, నరేందర్ గౌడ్, కల్వకుర్తి, మద్గుల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాల్ రాజు, దళపతి గౌడ్, మల్లేష్ నాయక్, గొడుగు మల్లయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అవ గణేష్, శేఖర్, శివ గౌడ్, శ్రీను నాయక్, పాండు, ఇమ్రాన్ బాబా, అభినవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, కాకీ శివ, మహేష్ నాయక్, రాహుల్ నాయక్, తదితరులు ఉన్నారు.

## పార్లమెంటు స్థాయి సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేద్దాం

**- యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడిదేల రాము**



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంటు ఎన్నికలలో విజయం సాధించేందుకు బుధవారం పార్లమెంటు స్థాయి బూతు లెవెల్ సమీక్ష సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్ హాలులో నిర్వహించడం జరుగుతుం దని దానిని విజయవంతం చేసేందుకు యువజన కాంగ్రెస్ శ్రేణులంతా విస్తృతంగా పాల్గొనాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదెల రాము కోరారు. మంగళవా రం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగింటిని అమలు చేయడం జరిగిందని వాటిలో కోట్లాదిమంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని పొందుతున్నారని తెలిపారు. 500 రూపాయలకే సిలిండర్ రైతుబంధు 2 లక్షల రైతు రుణమాఫీ లాంటి వాటిని అమలు చేయడం జరిగిందని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగిలిన హామీలను కూడా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యాపార రాజకీయవేత్తలు స్వార్థం కోసం పేదసామాన్య ప్రజలకు విరుద్ధంగా పాలన చేశారని ఆరోపించారు ఎన్నికలలో లబ్ధి పొందే దుకే మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని వాటిని మానుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బిజెపి బీఆర్ఎస్ కుమ్మకు రాజకీయాలు చేయడం వల్లే కవితలు అరెస్టు చేశారని ఆరోపించారు పార్లమెంటు స్థాయి సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు పాల్గొననున్నారని ఆయన తెలిపారు ఈ సమావేశంలో సురేందర్ యాదవ్, మస్తాన్ వెంకట్ రెడ్డి శ్రీను, పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**- ఆపదలో ఉన్న వారికి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ఆపన్న హస్తం అందించడం ఆదర్శనీయం**

**- మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు**





**లింగాల, మేజర్ న్యూస్:** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నంలో భాగంగా చలి వేంద్రం ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని ధారారం గ్రామ వాస్తవ్యులైన రాత్లావత్ రాములు నాయక్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడైన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ లింగాలలోని అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్న కారణంగా ప్రజల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛమైన చల్లని నీటిని అందించుటకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పుట్టిన గడ్డ ధారారం పై మమకారంతో మాతృభూమి రుణం తీర్చుకోవడానికి లింగాల మండలంలోని వివిధ గ్రామాలలో సేవా దృక్పథంతో సామాజిక సేవా కార్యక్రమాలను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ చేపట్టడం స్ఫూర్తిదాయకమని అన్నారు. గత కొన్నేళ్లుగా ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తమందిస్తూ చేస్తున్న పలు సేవా క్రమ కార్యక్రమాలకు తన తోడ్పాటు ఉంటుందని భరోసా కల్పించారు. చలివేంద్రం దాత మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రం కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. జన్మనిచ్చిన తన తండ్రి రాములు జ్ఞాపకార్థం తన స్వగ్రామమైన ధారారంతో పాటు మండల కేంద్రమైన లింగాలలో గత రెండేళ్ళుగా వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చుతున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా మండలంలో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృత పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి నారాయణ గౌడ్, మాజీ సింగల్ విండో కొండల్ రావు, జ్ఞానేశ్వర్ రెడ్డి, రామాలయ కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్, మహిళ అధ్యక్షురాలు ఇందిరమ్మ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని, ధాన్యం కొనుగోలుపై రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు గట్టు యాదవ్, పి.రమేష్, కురుమూర్తి యాదవ్, గౌడ్,మాణిక్యం, నందిమల్ల అశోక్, విజయ్ కుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ కరువు తీసుకొచ్చిందని 100 రోజులలో 15లక్షల ఎకరాలలో పంటనష్టం జరిగి 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకారానికి పంట నష్టం క్రింద రూ.25వేల రూపాయలు, ధాన్యం కొనుగోలుపై రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సమితి నాయకులు తిరుపతయ్య, రవిప్రకాష్ రెడ్డి, జాతృనాయక్, దేవర్ల నరసింహ, రఘువర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, ధర్మానాయక్, రంగారెడ్డి, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, నాగన్న యాదవ్, కంచె రవి, సయ్యద్ జమీల్, సూర్య వంశం గిరి, జోహేబ్, యస్.గోపాల్, సునీల్ వాల్మీకి, ఖాదర్ష, శంకర్, లొకాజి, మోహన్ యాదవ్, కొమ్ము శ్రీను, మర్రికుంట శ్రీను, తోట శ్రీను పాల్గొన్నారు.

## ఆర్డీవోకు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కొల్లాపూర్ మండలం చింతలపల్లి గ్రామంలో గత 26 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు సుగుణ భారతిల ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా అక్రమ తొలగింపులకు పాల్పడిన కొల్లాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్‌కు మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఐసిడిఎస్‌లో రాజకీయ ఒత్తిడిలకులోనై టీచర్లు ఆయాలపై అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. కొల్లాపూర్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి టీచర్లుగా పనిచేస్తున్న సుగుణ భారతీలకు సిడిపిఓ పిలిపించుకొని ఒకేరోజు రెండు మెమొలిచ్చారన్నారు, దానికి జవాబు కూడా ఆమెనే చెప్పి రాయించి మీకు ఏమీ కాదు ఏదైనా అయితే నేనున్నానని చెప్పి మళ్ళీ షో కాజు నోటీస్ జారీ చేశారని తెలిపారు, జిల్లా పిడి కార్యాలయానికి పంపించి బలవంతంగా సంతకాలు చేయించారని, సంతకం చేయకపోతే పోలీసు కేసు పెడతామని బెదిరించడం జరిగిందన్నారు, అక్రమ తొలగింపులకు పాల్పడిన సిడిపిఓ ను వెంబడి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వినతి ఇచ్చిన వారిలో జయమ్మ, అలివేలు, సుజాత, సాయిలు తదితరులు ఉన్నారు.

## హెచ్ఐవి ఇండికేటర్స్ పై సమీక్ష



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం, హెచ్ఐవి ఎస్టిఐ ఇండికేటర్స్ పై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్లు సూపర్వైజర్లు ఏఎన్ఎంలు డాటా ఎంట్రీ ఆపరేటర్లు ల్యాబ్ టెక్నీషియన్లు దాదాపు 173 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ మాట్లాడుతు.. హెచ్ఐవి ఎయిడ్స్ ఎన్ని మార్గాల ద్వారా వస్తుంది, ఎలా వస్తుంది, వాటి పరినామాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వాటిపై వివరించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ సుఖవ్యాధుల గురించి మాట్లాడుతూ.. ముఖ్యంగా మగవారిలో వ్యాధుల లక్షణాలు.. జననాంగాలపై కురుపులు, పుండ్లు, దురద, వాపు, మూత్రం పోయినప్పుడు మంట, చీము పడడం, మలద్వారం వద్ద పుండ్లు, దురద, స్రావాలు, నోట్లో పుండ్లు వంటివి ఏర్పడతాయని వివరించారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ జి కృష్ణ సాగర్, డీడీఎం రామాంజనేయులు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్, మక్బూద్, ఏఎస్ఓ తిరుమలేష్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# పాలమూరును అభివృద్ధి చేసింది నేనే ఓటు అడిగే హక్కు నాకు ఉంది

**- రేవంత్ రెడ్డి లోకల్ కాదు ఆయన అభ్యర్థి లోకల్ కాదు - దేశం బాగుండాలంటే మళ్లీ మోడీ రావాలి**

**- కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో డీకే అరుణ**



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచింది. తాజాగా మంగళవారం నారయణపేట నియోజకవర్గం లోని దామరగిద్ధ మండల పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ముఖ్య అథిగా హాజరై విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పై ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు రేవంత్ ఇంకా ప్రతిపక్ష నేతగా మాట్లాడుతున్నారు అని ప్రతి ఎన్నికల్లో డ్రామాలు చేయడంలో, మందిని మోసం చేయడంలో ఆయన దిట్ట అయన లోకల్ కాదు.. ఆయన అభ్యర్థి లోకల్ కాదు ఇక్కడొచ్చి డ్రామాలు ఆడితే ప్రజలే బుద్ది చెప్తారనీ ఏ ఆగ్రహం వ్యక్తం చేశారు .పాలమూరు బిడ్డగా పదవులు ఉన్నా లేకపోయినా.. పాలమూరు ప్రజలతోనే ఉన్నా.. ప్రజల కష్టసుఖాల్లో, అభివృద్ధిలోనూ నేనున్నా పాలమూరు బిడ్డగా మీ ముందుకొచ్చా ఆశీర్వదించండి.. అభివృద్ధిని చేసి చూపెడతానని దేశం కోసం మోడీ.. పాలమూరు కోసం అరుణమ్మ అనే నినాదాన్ని కార్యకర్తలు అంతా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఎవరెన్ని కుట్రలు చేసినా మరోసారి ప్రధాని మోదినే అందులో నో డౌట్ అన్నరు బూత్ స్థాయికి కేంద్రం ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లాలి కేంద్ర ప్రభుత్వ పతకాల ఫలాలు అందుతున్న ప్రతి ఇంటికి చెప్పాలని ప్రజలకు అవగాహన కల్పించి ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బి.ఆర్.యస్ కాంగ్రెస్ కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నాయి అని ఆనాడు నేను అధికారంలో ఉన్నప్పుడు చేసిన ప్రతి అభివృద్ధిలోనూ నా కృషి ఉంది కాంగ్రెస్ వాళ్ళు ఏమి చేయలేదు కాబట్టి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు ఓ ఆడబిడ్డగా నేనేమి అనలేను అని అనుకుంటున్నారేమో..? బిడ్డ ఖబార్ధార్ అంటూ చిట్టెం నర్సి రెడ్డి బిడ్డగా.. అటు సత్య రెడ్డి కోడలిగా... భరత సింహా రెడ్డి భార్యగా నేను ఎప్పుడు ప్రజాసేవలోనే ఉంటాను ఉంటున్నాను అని అన్నారు నిరుపేదల కట్టెల పొయ్యి కష్టాలు చూసి చలించిపోయిన మోడీ ప్రభుత్వం ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చాము అని మహిళా సంఘాలను రుణాలు, ముద్ర లోన్స్ ఇచ్చాము రైతులకు పెట్టుబడి సాయం ఆదిస్తున్నది మోడీనే రైతులకు ఎరువులపై ఏడాదికి 18000 అందిస్తున్నాం ఇచ్చిన మాట ప్రకారం.. అయోధ్యలో రామ మందిరం నిర్మాణాము చేపట్టి బాల రాముడిని సోంత ఇంట్లోకి చేర్చిన ఘనత మోడీ దే.. అని రామరాజ్యం రావాలంటే.. కొత్త యుగం సిద్దించాలంటే మోడీ మరోసారి ప్రధాని కావాల్సిందే అని భావి భారత వికాసం కోసం ప్రదాని మోడీ చేస్తున్న యజ్ఞంలో మనమంతా భాగస్వాములం అవుదాం అని అన్నారు. యం.ఆర్.పి.యస్ గత 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటం ఫలించింది పాలమూరు అభివృద్ధిలో నేనున్నా పాలమూరు ప్రజల కష్టాలు తీర్చేందుకు కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, ఇతర ప్రాజెక్టల కోసం గద్వాల నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశాను ఈ రోజు పాలమూరు ప్రజల సాగు, తాగు నీరు అందుతున్నాయి అంటే అది ఆనాడు అరుణమ్మ చేసిన ఘనతే ఆనాడు నేనుపట్టుబట్టక పోతే.. పాలమూరు సర్వే జిఓ వచ్చేది కాదు.. పాలమూరు అభివృద్ధికి భీజం పడేది కాదు ఆ నాడు ఆర్.డి యస్ స్లుయిస్ మునివేతలో రైతుల ముందుండి రాయలసీమ రౌడీలతో పోరాడింది నేను బాజాప్తా మహబూబ్‌నగర్ పరిధిలో ఓట్లు అడిగే హక్కు నాకే ఉంది అని అన్నారు.రాష్ట్రంలో బి.ఆర్.యస్ పని అయిపోయింది అని బిడ్డ జైలుకుపోయింది, కొడుకుపై కేసు అయింది. అయ్య ఏటుపోతాడో తెలియదు దేశంలో కాంగ్రెస్ లేనేలేదు, అమలుకు నొచని హామీలతో కాంగ్రెస్ పబ్బం గడుపుతోంది రాష్ట్రం అప్పుల కుప్పలోకి జారిపోయిందని కాంగ్రెస్ చేతులెత్తేసింది అని దేశంలో రాహుల్ ప్రధాని అయితే.అరుగ్యారంటీలు అమలు చేస్తారంట.. అయన ప్రదాని అయ్యేది లేదు.. ఇక్కడ అరు గ్యారంటీలు అమలు చేసేది లేదు నారయణ పేట జిల్లాపరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తాను అని అన్నారు. బిజెపి యువ నాయకుడు సత్యయదవ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రంతంగ్ పాండు రెడ్డి మండల అధ్యక్షుడు సత్యనారయణ గోపాల్ రావు వివిధ గ్రామాల బిజెపి నాయకులు లాలప్ప బి శివరాజ్ వెంకటయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులను స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్**



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో స్వయం సహాయక సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించే అంశంపై అన్ని మండలాల ఏపీఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు స్వయం సహాయక సంఘాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటివరకు 228 మంది (ఎస్‌హెచ్‌జీ సభ్యులని) గుర్తించామని అధికారులు చెప్పగా.. మొత్తం 1.32 లక్షల జతలు కుట్టాలి కాబట్టి వేగంగా పని పూర్తి చేయడానికి 500 మందిని గుర్తించాలని ఆదేశించారు. బట్ట వచ్చిన వెంటనే వేగంగా పని పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి సకాలంలో ఏకరూప దుస్తులను అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఇంచార్జి డీఆర్డీవో నాగేంద్ర, అదనపు డీఆర్డీవో భీమయ్య, డీపిఎం అరుణ, అన్ని మండలాల ఏపిఎం లు పాల్గొన్నారు.

## వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మక్తల్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ. రవికుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశంలో శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరై మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలకు సంసిద్ధం కావాలని , ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశా- నిర్దేశం చేయడం జరిగింది, ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించి ఇప్పటికే మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఐదు గ్యారంటీలను అమలు పరచడం జరిగింది. అందులో ప్రధానమైనవి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహ జ్యోతి పథకం కింద రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇప్పటికే ప్రభుత్వపరంగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది, బూతు స్థాయి నుండి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, ప్రతి బూతు నుండి భారీ మెజార్టీ తీసుకురావాలని ప్రత్యేకంగా మన మక్తల్ నియోజకవర్గం నుండి మన పార్లమెంట్ అభ్యర్థికి భారీ మెజార్టీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ ప్రసంగించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అయోడిన్‌లోపంపై విద్యార్థులకు అవగాహన - పరిశీలించిన డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి



**మక్తల్ మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 30 గ్రామాల్లో మంగళవారం విద్యార్థులకు జాతీయ అయోడిన్ లోప రుగ్మత నియంత్రణ కార్యక్రమం నేషనల్ అయోడిన్ డిఫీషియన్సీ డిజార్డర్ కంట్రోల్ ప్రోగ్రాం నిర్వహించారు. మఖ్తల్ మండలం నుంచి సంగంబండ, చందాపూర్, కర్ని, ముస్లాయిపల్లి పాఠశాలలను ఎంపిక చేసి విద్యార్థులకు సాల్ట్, అయోడిన్ టెస్ట్, యూరిన్ టెస్ట్‌లు నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి కర్ని, చందాపూర్, ముస్లాయిపల్లి గ్రామాల్లో కార్యక్రమంను పరిశీలించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ శాంపిల్లను హైదరాబాద్‌కు పంపించామని, అయోడిన్ శాతం తక్కువగా ఉన్న వారికి అయోడిన్ ఉప్పును వాడాలని సూచించినట్లు తెలిపారు. అయోడిన్ లోపం కారణంగా గాయ్ టర్, మానసికంగా శారీరకంగా ఎదుగుదల లోపం ఉంటుందని, అయోడిన్ సరైన మోతాదులో తీసుకోవాలని అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది కర్ని డాక్టర్ తిరుపతి, చందాపూర్ డాక్టర్ వినోద్ కుమార్ గౌడ్, ముస్లాయిపల్లి డాక్టర్ హబీబ్, ఏఎన్ ఎం పద్మావతి, స్కూల్ హెచ్ ఎం విశాల, పాల్గొన్నారు.

## అయిజలో వ్యాసరచన పోటీలు సబ్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ విడుదల



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ వ్యాసరచన పోటీలు ఐజ పట్టణ పరిధిలో ఉన్న కాకతీయ స్కూల్ నందు ఈ శనివారం అనగా 06-02-2024 న 8,9,10 తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంబెద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకను నైపుణ్యం ను పెంపొందించే ఇలాంటి ప్రోగ్రాం లను నిర్వహించడం అనేది గొప్ప ఆలోచన విధానం అని ఇలాంటి వాటి వల్ల పిల్లలు మహోన్నతమైన వ్యక్తుల చరిత్రను తెలుసుకుని వారి ఆలోచన విధానాల్లో నడవడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందిస్తున్నాము అని అన్నారు.అలాగే ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలపై శ్రద్ధ తీసుకుని ఈ ప్రోగ్రాంలో పాల్గొనేలా పిల్లలను ప్రోత్సహించి పంపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు మైనర్ బాబు, లోకరాజు ఏ ఈ ఓ, శ్రీకాంత్ నరేంద్ర వర్మ , వి.సుబ్బన్న, అంజి, 4 వ వార్డ్ దేవరాజు, దేవేందర్, మహేందర్ , నక్క ప్రవీణ్, బుడగ జంగం జిల్లా అధ్యక్షులు మారెప్ప, సిద్దన చిన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై మద్దూర్, కోస్గి, ఎక్సైజ్ పోలీసుల సంయుక్త దాడులు : ఎస్ఐ రామ్‌లాల్





**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మద్దూరు మండలంలో లోక్ సభ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడానికి మరియు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించడనికి శాంతి భద్రతలు పరిరక్షించే క్రమంలో డిఎస్పి లింగయ్య పర్యవేక్షణలో, కోస్గి సిఐ సోమ నర్సయ్య ఆధ్వర్యంలో మద్దూర్, కోస్గి పోలీసులు, కోస్గి ఎక్సైజ్ పోలీసులు, టాస్క్ ఫోర్స్, స్పెషల్ పార్టీ పోలీసులు సంయుక్తంగా పల్లే గడ్డ తాండలో మరియు మేడికుంట తండాలలో మరియు పరిసర పొలాలలో మూకుమ్మడిగా దాడులు నిర్వహించి సుమారు 1125 లీటర్ల బెల్లం పానకం, 8 లీటర్ల సరాయి లభ్యమైందని వీటి విలువ సుమారు లక్షల 15 వేల రూపాయలు ఉంటుందని వాటిని పట్టుకుని ధ్వంసం చేయడం జరిగిందని మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలలో అనుమతులు లేకుండా సారాయి తయారుచేసిన లేదా అందుకు ప్రోత్సహించిన, లైసెన్స్ లేకుండా మద్యం విక్రయించిన, నిల్వ ఉంచిన, ఇతరులకు సరఫరా చేసిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరం అయితే పిడి ఆక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరగడానికి మండల ప్రజలు సహకరించాలని ఎస్సై తెలిపారు. ఈ దాడులలో కోస్గి ఎస్సై నరేష్, ఎస్ఐ శ్యాంసుందర్, ఎక్సైజ్ పోలీసులు, టాస్ఫోర్స్, స్పెషల్ పార్టీ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### - నివాళులు అర్పించిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ



**గద్వాల మేజర్‌న్యూస్:** బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు మొగలాయి అరచకాల్ని ఎదిరించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గౌడ కుల సంఘ నాయకులు ఏర్పాటు చేసిన వేడుకలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాపన్న గౌడ్ చిత్రపటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెడ్పిచైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ..సబ్బండ వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని స్థాపించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చడానికి ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని వర్ధంతి సందర్భంగా సరితమ్మ పిలుపునిచ్చారు...రాచరిక వ్యవస్థ నీడలో జమిందారీ, జాగీర్దార్లు సాగిస్తున్న అరాచకాలను చూసి కుపితుడై బహుజన కులాలను ఏకం చేసి పోరాటం సాగించారు. గద్వాల జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు గాను కృషి చేస్తానని, స్థల సేకరణ చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకుని వస్తామని గౌడ కుల సంఘం నాయకులకు సరితమ్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కౌన్సిలర్ నరహరి గౌడ్, పాతపాలెం ఆనంద్ గౌడ్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,గోవింద్ గౌడ్,జనార్ధన్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, కౌన్సిలర్ కృష్ణ,మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప,ఇసాక్,తుమ్మల నరసింహులు,భాస్కర్ యాదవ్,మహ్మద్,నాగ శంకర్,కొటేష్, లక్ష్మినారాయణ గౌడ్, పిఎన్ఆర్ జగదీష్, కృష్ణ గౌడ్ మేడం రామకృష్ణ, వీరన్న, చేపల చిన్న,స్వామి నాయుడు, ఇసుక పరుశరాముడు, పాల్వాయి భాస్కర్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, ఎల్కూర్ నర్సింహులు, జంగం శేఖరయ్య,రాంచందర్ గౌడ్, నారాయణ గౌడ్ గౌడ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, మొగల్ పాలకుల పెత్తనాన్ని ప్రశ్నించి మొగల్ పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలను వనపర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మధుసూదన్ గౌడ్, శంకర్ గౌడ్ , వరప్రసాద్ గౌడ్,, కృపానంద గౌడు, నాగరాజు గౌడ్, భగవంతు గౌడ్, ఏ.ఆర్. గౌడ్. నరేందర్ గౌడ్, రామన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, రాజకీయ జేఏసీ కన్వీనర్ సతీష్ యాదవ్, కౌన్సిలర్ నాగన్న,, పరశురాం, వివిధ కులా సంఘాల పెద్దలు, వివిధ మతాల పెద్దలు, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## బహుజన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ - ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మొగల్ పాలకుల పెత్తనాన్ని ప్రశ్నించి మొగల్ పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు, బహుజన యోధుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ అని ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ, వర్ధంతి వేడుకలను టిజేఏసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజూ గిరి రాజా చారి, కవి శ్రేష్ఠుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటీ నరసింహ శర్మ, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తగవుల వెంకటస్వామి, గౌడ సంఘం జిల్లా నాయకులు వరప్రసాద్ గౌడ్, నరేందర్ గౌడ్, మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు బాలేమియా, మున్సిపల్ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, భాషా నాయక్, గిరిజన సంఘం నాయకులు చంద్రశేఖర్ నాయక్, శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన విప్లవ వీరుడు సర్వాయి సర్దార్ పాపన్న - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మొగల్ పాలకుల పెత్తనానికి, పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగిం చిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొరలు, భూస్వాముల ను ఎదుర్కోవడానికి మొదటగా తన సొంత ధనాన్ని ఖర్చు పెట్టి ఆయుధాల్ని సమకూర్చడానికి అనగారిన కులాలను ఐక్యం చేసి సైనికులుగా మలుచుకున్నాడు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నాయకత్వంలో దళిత బహుజనులు ఐక్యంగా నిలిచి భూస్వాముల మీద పోరాటం చేసి విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ , కౌన్సిలర్లు జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, చీర్ల సత్యం సాగర్, విభూది నారాయణ, వెంకటేష్, పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, సత్య శీలా రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్ దగ్గర తనిఖీలో దొరికిన డబ్బు



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాష్ట్ర సరిహద్దు జలాల్పూర్ చెక్‌పోస్ట్ దగ్గర పోలీసులు కేంద్ర సాయుధ పోలీసు బలగాల తనిఖీల్లో నిన్న సాయంత్రం నారాయణపేట నుండి కర్ణాటక రాష్ట్రం యద్గిరి కి వెళ్తున్న మహ్మద్ సోఫి శర్మాత్ వద్ద 1,03,715/- రూపాయలు పట్టుకొని గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అమౌంట్ సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సత్కారం



**మక్తల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపికైన కల్వ సుజాతను నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, కోశాధికారి అగ్లర్ రేఖ ఆధ్వర్యంలో మఖ్తల్ సభ్యులందరూ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలు, ఆటలపోటీల్లో విజేతలకుబహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు వడ్వాట్ సుజాత, లంకాల సుజాత, స్వప్న, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బిజెపి కార్యకర్త క్షేత్ర స్థాయిలో పార్టీకోసం పనిచేయాలి

### -బిజెపి పార్లమెంట్ ప్రభారి నరేందర్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** మంగళవారం జిల్లా బిజెపి కార్యాలయంలో పట్టణ శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశం నిర్వహించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపి కి ఓటు వేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ప్రతి శక్తి కేంద్రం ఇంఛార్జి తమ శక్తి కేంద్రంలోని బూతుల లో ప్రతి ఇంటి కి క్రెంద్ర ప్రభుత్వం ఇస్తున్న పతకాలను లెలియ పర్చలన్నారు. ప్రతి ఇంటి కి బిజెపి కమలం పువ్వు గుర్తు పంప్లెంటును పంపిణీ చేయాలన్నారు. పాలమూరు జిల్లా కు చెందినవ్యక్తి సిఎం ఉన్నారు.కానీ పార్లమెంటు ఎన్నికల ఇంఛార్జి గా ఉన్నా సిఎం రేవంత్ రెడ్డి బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దీన్ని బట్టి చూస్తే అర్థ మౌతుంది కాంగ్రెస్ ఓటమిని ఒప్పుకున్నారని నరేందర్ అన్నారు. పార్ల మెంట్ ఎన్నికలలో బి. ఆర్ ఎస్ పోటిలో నే లేదు, ఉన్నది కాంగ్రెస్ కు బీజేపి మధ్యనే పోటీ ఉంటుందన్నారు. తెలంగాణ లో ఉన్న 17ఎంపి స్థానాలలో పాలమూరు పార్ల మెంట్ స్థానం గెలుపు ను ప్రజులు నిర్ణయించారు. కానీ అత్యధిక మెజారిటీ తో పాలమూరు పార్లమెంటు గెలుపుకు మనం ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజ రెడ్డి, బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్ రెడ్డి, క్రి స్టి యా నాయక్ ,జిల్లా కోశాధికారి ఎస్ పాండు రంగారెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అచు గట్ల అంజయ్య, సీనియర్ నాయకుడు కె.రాములు,కిషోర్ ముదిరాజ్ ,పోతుల రాజేందర్ రెడ్డి ,సతీష్ కుమార్, యాదయ్య పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ జి.రవినాయక్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా గ్రామాలలో అవగాహన కల్పించాలని జి. రవి నాయక్ వైద్య,ఆరోగ్య శాఖ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశమందిరంలో జిల్లా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బస్తీ దవాఖాన, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సరిపోయే విధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని, గ్రామాలలో ప్రతి ఆశా వర్కర్ దగ్గర 300 (ఓ.ర్.ఎస్) ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా, వడదెబ్బ బారిన ఎవరు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు, (ఓఆర్.ఎస్) ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా, వడదెబ్బ బారిన పడకుండా,తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడకుండ, సరైన షెడ్, నీడ కోసం టెంట్, కూర్చిలు, త్రాగు నీరు, ప్రతి కేంద్రంలో 150 (ఓఆర్ఎస్) అందుబాటులో ఉండేలా అన్ని సదుపాయాలు, ఏర్పాటు చేయాలన్నారు. వేసవి కార్యాచరణ ప్రణాళిక ద్వారా పట్టణ, మండల,గ్రామ ప్రత్యేక అధికారులు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,ఎం.పి.డి. ఓ.లు, సమన్వయము చేసుకుంటూ త్రాగు నీటి సరఫరా సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బోర్లు, పైప్ లైన్, వాల్స్ లను రిపేర్లను ఆదివారం వరకు త్వరగా పూర్తి చేసి నివేదిక ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీటి సోర్స్ నుండి గ్రామం లోని ఓ హెచ్.ఎస్.అర్ కు త్రాగు నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, బోర్లు లేని చోట నీటి సౌకర్యం అందించాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశా లకు 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'ల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాల ద్వారా జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యంగల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ పనులు, త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మతులు, నిరుపయో గంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికలకోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు ఎం.పిడీ.ఓ, ఎం.పీ.ఓ కమిటీ ద్వారా జూన్ 12 లోపు పనులు పూర్తి చేసేల ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పోటీ పరీక్షలకు చదివే విదర్థులకు, ప్రభుత్వం నుండి కోచింగ్,రెసిడెన్షియల్, స్టడీ హాల్స్, సౌకర్యాలను కల్పించాలన్నారు. గ్రామ పట్టణ స్థాయిలో కమ్యూనిటీ భవనాలలో, రీడింగ్ రూమ్స్, ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాస్థాయిలో ప్రజావాణి ద్వారా వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్.సి.,ఎస్.టి.,బి.సి., మైనారిటీ శాఖ లపై సమీక్షించారు.ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ పెండింగ్ స్కాలర్ షిప్ పారం లు సంక్షేమ కార్యాలయాలకు త్వరగా అందించాలని అన్నారు.ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు లో జిల్లా ఎస్.సి.సంక్షేమ శాఖ రాష్టం లోనే మొదటి స్థానం లో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఎస్. మోహన్ రావు, డిఆర్డిఓ, పి.నరసింహులు, జడ్.పి. సిఈ.ఓ రాఘవేంద్రరావు, డిఆర్ఓ, కె వి. వి. రవికుమార్, ఆర్డిఓ నవీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు దరఖాస్తు చేసుకొని, ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన 5కె రన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కోవాలని, ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పౌరులందరికీ సమాన ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. జాతి, కులం, మతం ఆధారంగా కాకుండా అభివృద్ధి, ప్రగతి ప్రాతిపదికన పనిచేసే ప్రభుత్వాలను ఎన్నుకోవడానికి ఓటు హక్కు గొప్ప అవకాశం అని చెప్పారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు ఫామ్ - 6 ద్వారా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేయించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యాసంస్థల్లోనూ ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటు ప్రాధాన్యతను వివరించే వీలుపడుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాల నిండిన వారందరూ మే మూడవ తేదీ వరకు ఓటు హక్కును వినియోగించుకునేలా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కొత్త ఓటర్లు, ముఖ్యంగా యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాత బస్టాండ్ నందు జిల్లా అధికారులు, బి.ఎల్.ఓలు,మున్సిపల్ సిబ్బందితో ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్ చందర్, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, గద్వాల తహసిల్దారు వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, డివైఎస్ఓ ఆనంద్, ఇతర అధికారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ఆలోచన ఆచరణలే పెట్టుబడులు : డా:విజయ్ కుమార్

### - ఏప్రిల్ 22 న దరిత్రి దినోత్సవం నిర్వహించాలి-ప్రొ: కె.పురుషోత్తం రెడ్డి - జాతీయస్థాయి బయోపెస్ట్ కార్యాశాల ముగింపు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జీవో వైవిధ్య పరిరక్షణ మరియు మానవ జీవితం పై దాని ప్రభావం అనే అంశంపై గత నెల 26 నుండి ఏప్రిల్ 2 వరకు వారం రోజులపాటు జరిగిన జాతీయస్థాయి బయోపెస్ట్ కార్యాశాల మంగళవారం ముగిసింది. సమావేశానికి అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి ప్రముఖ పర్యావరణ వేత్త హాజరయ్యారు. ప్రొ పురుషోత్తం మాట్లాడుతూ, గౌరవప్రదమైన మానవుడు విలాసవంతమైన జీవితం కొరకు వాడే ఏసి రిఫ్రిజిరేటర్ సెంటు ప్రొపెలింగ్ గ్యాస్ వంటి రసాయనాల వల్ల భూమి నుండి 30 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న స్ట్రాటోస్పియర్ లోని ఓజోన్ పొరకు ఏర్పడే రంధ్రాల వల్ల మానవాలికి విపరీత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దేశంలో జరిగిన భోపాల్ సంఘటన గుర్తు చేస్తూ 1984 డిసెంబర్ 2 అర్ధరాత్రి యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ అనే కంపెనీ అజాగ్రత్తత వలన మిథైల్ ఐసో సైనేడ్ గ్యాస్ లీకేజీ వలన దాదాపు 3,800 మంది చనిపోయారన్నారు. 3 లక్షల మంది చర్మ గొంతు ఊపిరితిత్తులు కండ్లకు సంబంధించిన ఎన్నో రుగ్మతులతో బాధపడటం జరిగిందన్నారు. కానీ ఓజోన్ పొర లేకుంటే మానవ జనాభా మనగడ కష్టం ఈ భూమి మీద జీవించడం మనమే చివరి తరం కాదు ఇంకా ఎన్నో తరాలు జీవించాల్సి ఉంది మానవులు తన అవసరాల తీరిన తర్వాత ఎన్నో వ్యర్థ పదార్థాలను ప్రకృతిలోకి ముఖ్యంగా సముద్రంలోకి వెళ్లడం వీటి వలన సముద్రం మొత్తం ఒక చెత్త బుట్ట లాగా తయారయిందన్నారు. సంవత్సరాంతం ఎన్నో పండుగలు జరుపుకుంటారు .అలాగే ప్రతి ఒక్కరు ఏప్రిల్ 22న ఎర్త్ డే జరుపుకొని పర్యావరణ పరిరక్షణ ప్రజల బాధ్యత అని గుర్తించాలి అంటూ ఎన్నో రకాల పర్యావరణ పరిరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు లాయర్ డాక్టర్ ఇంజనీర్ కలెక్టర్ కావాలని ఆశిస్తారు కానీ ఏ ఒక్కరు పర్యావరణ ప్రేమికునిగా మారాలని చెప్పరు. కానీ మీరు చదువు అనంతరం ఉద్యోగాల కొరకై రాసే పోటీ పరీక్షలలో మాత్రం పర్యావరణం పైనే ఎన్నో ప్రశ్నలు వస్తాయి ప్రపంచమే పర్యావరణం గూర్చి ఆలోచిస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు పర్యావరణవేత్తగా మారాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయి బయోఫెస్ట్ కార్యసాలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయకుమార్ మాట్లాడుతూ, మొక్కల పెంపకం వాటి ఎంపిక ఉపయోగపట్ల పిల్లల నుంచి పెద్దల వరకు అవగాహన కలిగిస్తే దేశంలోని పట్టణాలు నగరాల రూపురేఖలు మారిపోతాయి ప్రజల ఆరోగ్యం ఆలోచనలు మెరుగుపడతాయి మురికి కూపాల స్థానానే సుందరమైన పట్టణాలు కనిపిస్తాయి దీనికి అవగాహన ,ఆలోచన , ఆచరణలే అసలైన పెట్టుబలంటూ మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎగ్జిబిషన్లో అంతరించిపోతున్న జీవులు విత్తనాలపై కొత్త వంగడాలపై అదేవిధంగా అంతరించే ప్రమాదం ఉన్న జీవుల జన్యు బ్యాంకులను ఏ విధంగా భద్రపరచుకోవాలి అనే అంశాలపై లైఫ్ సైన్సెస్ అధ్యాపకులు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయోఫెస్ట్ కన్వీనర్ అమీనా ముంతాజ్ జహాన్, వైస్ ప్రిన్సిపల్ శ్రీపాద గంగాధర్, ప్రాచీ శ్రీవాత్సవ, షబానా తబస్సు, డాక్టర్ కె. సుధీర్, వెంకటరమణమూర్తి, డాక్టర్. సి.హెచ్ శివప్రసాద్, నసీం భాను, శ్రీవాణి, త్రివేణి, శ్వేతా రాణి, శ్రీలత, వర్ధిని ప్రియా, నాగలింగం పాల్గొన్నారు.

## 5న అచ్చంపేటకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక

### - జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గువ్వల బాలరాజు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** ఈనెల 5న అచ్చంపేటకు బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజి శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు తెలిపారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థాయి సమావేశంలో భాగంగా ఈనెల 5వ తేదీ శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు అచ్చంపేట పట్టణం లింగాల రోడ్డులోని బికే ప్యాలెస్ లో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు సమావేశానికి అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండల, గ్రామాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ అందరూ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్. కౌన్సిలర్ అంతటి శివ. శివ. జెడ్పీటీసీ రాంబాబు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల మద్యంరాకుండా కట్టడి

### - పాత నేరస్తులు పట్టుపడితే పెనాల్టీలు వేసి జైలుకు పంపిస్తాం

### - ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



**తిమ్మాజిపేట, మేజర్‌న్యూస్:** రాబోయే ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి మద్యం రాకుండా కట్టడి చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాన్ని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. మద్యం గోదాంలో ఉన్న మధ్య నిల్వలను, రికార్డులను పరిశీలించి బ్రేకేజ్ అయిన బాటిల్ల మూతలను ఆయన ఆధ్వర్యంలో దగ్ధం చేయించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా సారాయి అమ్మితే కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని పై అధికారుల సూచనల మేరకు గత నెల 29 నుండి 2 వరకు సారాయి కోసం స్పెషల్ డ్రైవ్ చేశాము. అలాగే నేటి నుండి డ్రగ్స్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మళ్లీ పాత నేరస్థులు ఎవరైనా పట్టుబడితే కేసులు పెట్టి రెండు లక్షల వరకు పెనాల్టీ వేసి జైలుకు పంపిస్తామన్నారు. ఈనెల 3 నుంచి 8 తారీకు వరకు డ్రగ్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని 9 నుండి 13 వరకు కర్ణాటక నుండి గాని గోవా నుండి గాని వచ్చే లిక్కర్ పై ఫోకస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సీజన్లో కింగ్ ఫిషర్ లైట్ బీరు ఓసి లిక్కర్ షాటేజ్ ఉండడం వలన రేషన్ పద్ధతిలో వైన్ షాప్ లకు సమానంగా అందివ్వడం జరుగుతుందని తెలిపారు ఆయన వెంట డిపో ఇన్చార్జి మేనేజర్ అబ్దుల్ వాసే స్టోర్ ఆఫీసర్లు లచ్చయ్య శివ మధు విజయలక్ష్మి ఎక్సైజ్ ఎస్ఐ బలిశ్వరి ఎక్సైజ్ సిబ్బంది రమేష్ ఆశీర్వాదం ప్రశాంతి ఉన్నారు.

## శక్తి పీఠంలో ఉగాది కరపత్రాల విడుదల



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట స్థానిక శక్తి పీఠంలో మంగళవారము తెలుగు నూతన సంవత్సరం, కేథ నామ సంవత్సర ఉగాది పండుగ కరపత్రాలను శక్తి పీఠం ట్రస్ట్ సభ్యుల చేత విడుదల చేయడం జరిగింది. ఈ నెల 9వ తేదీన శక్తి పీఠం ఆధ్వరములో ఉగాది ఉత్సవాలలో భాగంగా పంచాంగ శ్రవణం, పచ్చడి పసాద వితరణ జరుగునని, మరియు ధార్మిక ఆధ్యాత్మాక, సామాజిక, సేవా విభాగాలలో విశిష్ఠ సేవలందించిన వక్తులకు శక్తి పీఠం తరపున ఉగాది పురస్కారములను పదానం చేయబడునని శక్తి పీఠం ట్రస్ట్ సభ్యుడు రుద్రసముద్రం రాములు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామీ శాంతనంద, ట్రస్టీ సభ్యులు నడిమింటి మురళిధర్, యాదగిరి నారాయణరెడ్డి, దోమ సుధాకర్, నంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తై బజార్ రద్దుతో సంతోషంగా ఉంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తై బజారు రద్దు చేయడంతో వీధి వ్యాపారుల, రైతుల మొఖాలలో సంతోషం ఆనందం కనిపిస్తుంది అని వారిని చూస్తే నాకు సంతోషంగా ఉంది అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 45 వ వార్డు పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో వీధి వ్యాపారులతో, రైతులతో పాటు వినియోగదారులను ఆయన పలకరించారు. తై బజారు రద్దు కావడం తో వీధి వ్యాపారులు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన వ్యాపారులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ లో చట్టబద్ధంగా తీర్మానం చేసి, తై బజారు రద్దు చేయడం జరిగిందని, వీధి వ్యాపారులు చేస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నాం అని, మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం కంటే పేదవారి ఆత్మ గౌరవం మాకు ముఖ్యం అని ఇన్నాళ్లు తై బజారు పేరుతో వీధి వ్యాపారులు దౌర్జన్యాలకు, వేదింపులకు, అవమానాలకు గురి కావడం తో బాధ పడే వారని అవన్నీ నిన్నటితో పోయాయని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరం లోపు మాడల్ మార్కెట్ గా రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మార్కెట్ లో కావాల్సిన మౌలిక సదుపాయాలు వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాన్ వెజ్ వ్యాపారులు తీవ్రమైన ఎండకు అనారోగ్య సమస్యలకి గురి అవుతున్నారని ఆయన దృష్టికి వ్యాపారులు తీసుకుని రావడంతో నాన్ వెజ్ వ్యాపారులకు తాత్కాలిక షెడ్ ఏర్పాటు చేయాలని వార్డు కౌన్సిలర్ చిన్న ను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న నాన్ వెజ్ మార్కెట్ ను త్వరలో పూర్తి చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్ , జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, సిజె బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్ చిన్న, లక్ష్మణ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, జగదీష్, వెంకట లక్ష్మీ, అబ్దుల్ హక్, రాజు గౌడ్ ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాటలు నమ్మి మరోసారి మోసపోవొద్దు : డీకే అరుణ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో ధన్వాడ, మరికల్ మండలాల బిజెపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ధన్వాడ దమ్మెంటో చూపిస్తాం మా ఇంటి బిడ్డను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అరుణమ్మ గెలుపునకు బూత్ స్థాయిలో కార్యకర్తలు చేయాల్సిన ప్రచారం, ప్రణాళికల పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అరుణమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగతాం గొర్రెల కోసం కుర్మోళ్ళు కట్టిన ప్రతి డిడిని రెవంత్ వెనక్కి ఇవ్వాలి. మోసపూరిత మాటలు ఇంకెన్నాళ్లు ఈ రోజు కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటున్నట్లు అరుగ్యారంటీలు అమలు అయ్యాయా? 500 గ్యాస్ సిలిండర్ ఇచ్చారా? పాలమూరు ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మి మరోసారి మోసపోవొద్దు ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను అని తెలిపారు. పార్లమెంట్ లో పాలమూరు వాయిస్ వినిపించాలంటే ఇక్కడ అరుణమ్మ గెలవాలి అందుకోసం బూత్ స్థాయిలోని ప్రతి కార్యకర్త ప్రతి వ్యక్తిని కలవాలి దేశం కోసం మోదీని పాలమూరు కోసం అరుణమ్మ ను గెలిపించాలని ప్రజలను సిద్ధం చేయాలి మోడీ సంక్షేమ పథకం చేరని ఇల్లు దేశంలోనే లేదు అందుకే ప్రతి ఓటరు బీజేపీ ఓట్లసేందుకు సిద్ధంగా ఉన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరుపేదలకు రేషన్ బియ్యం, రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ముద్ర లోన్స్, గ్రామీణ ప్రాంతం ప్రజలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారు. ఆర్టికల్ 370 రద్దు చేశాడు. చట్టసభల్లో 33% మహిళలకు రిజర్వేషన్ అమలు చేసాడు. దేశంలో లోని ఏ ఊరు వెళ్లినా మోడీకే ఓటేస్తామన్న వేవ్ మొదలైంది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు రథం పాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాకం సురేందర్, ఎంపీటీసీలు ఉమేష్ కుమార్ గుప్తా, జట్రం గోవర్ధన్ గౌడ్, బీజేవైఎం సీనియర్ నాయకులు పంది రామచంద్రయ్య, తిరుపతి రెడ్డి, చిట్టెం రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసి కురువ మల్లయ్య, లంకాల శ్రీనివాస్ గౌడ్, ఎలిగండ్ల శ్రీరామ్, చీరాల విష్ణువర్ధన్ రెడ్డి, జుట్ల రాఘవేందర్ గౌడ్, కురుమూర్తి యాదవ్, సంద రవికుమార్ ముదిరాజ్, నీరటి చరణ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పియూలో ఉద్యోగమేళ

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** చెన్నైకి చెందిన ఐసిసిఐ అధీకృత శిక్షణ భాగస్వామి టీవీఎస్ సంస్థ ద్వారా నేడు పియు లో జాబ్ మేళా నిర్వహిస్తామని డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ ప్రిన్సిపాల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.చెన్నైకి చెందిన అకడమిక్ ఆడిటోరియం టీవీఎస్ ఆర్గనైజేషన్‌లో ఐసిసి బ్యాంక్ యొక్క అధీకృత భాగస్వామి ఎంసో ఎ,ఎంకం,యూజీ, విద్యార్థుల కోసం రిలేషన్షిప్ మేనేజర్ పోస్ట్ కోసం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తామని ప్రకటించారు. 4వ సెమిస్టర్ విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని జుమ్మా మసీదులో మంగళవారం సాయంత్రం వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఎల్లవేళలా ముస్లిం సోదరులకు నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు యూత్ అధ్యక్షుడు ఎండి బాల పిరు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య ఎండి కాలిక్ ఆరిఫ్ సాదిక్ జమీర్ మతిన్ జావిద్ మహమూద్ మసూద్ నరేందర్ బ్యాదరి శాంతయ్య ఉప్పరి యాదగిరి మెకానిక్ శంకర్ నాగరాజు పార్థసారథి కొంకల్ కృష్ణయ్య తెలుగు బాలయ్య శివాలు గంట వెంకటరెడ్డి కర్రెల శ్రీరాములు కిషోర్ శివుడు వెంకటేష్ భాస్కర్ రవి నాయక్ కిష్టి మల్లేష్ తదితరులున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456